క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పర్యటన

చింతూరు: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు గురువారం చింతూరు మండలంలో పర్యటించనున్నట్టు మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగే వలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.30కు చిడుమూరు పంచాయతీలోని నర్సింహాపురంలో, 3.30కు పాలగూడెంలో, సాయంత్రం 4.30కు చిడుమూరులో నిర్వహించనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హెచ్ఐవీపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

చింతపల్లిరూరల్: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై గిరిజనులకు అవగాహన అవసరమని స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ఇందిరా ప్రియాంక అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారపు సంత కావడంతో నాగసాయి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ పూర్తిగా నిర్మూలించడం మన చెతుల్లోనే ఉందన్నారు. ఎయిడ్స్‌కి మందు లేదని,నివారణ ఒక్కటే మార్గమన్నారు. ఎయిడ్స్ సోకిన వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఐసీటీసీ కౌన్సిలర్ కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం


అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజుబాబు, సీడీపీవో బాలచంద్రమణి దేవి

హుకుంపేట: మండలంలోని మఠం పంచాయతీ గన్నెరుపుట్టులో రూ.10లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ కూడా రాజుబాబు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ కిట్‌లను అందజేస్తోందన్నారు. చిన్నారుల కోసం ప్రీ స్కూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సీడీపీవో బాల చంద్రమణి దేవి, సర్పంచ్ శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు తగవు


మాట్లాడుతున్న నాయకులు శేఖర్, శ్రీనివాస్

జి.మాడుగుల: ఓటర్లు లేని భారత్ ఆదివాసీ పార్టీకి అధ్యక్షుడైన మొట్టడం రాజబాబు, నీతి, నిజాయితీగా రాజకీయాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజును విమర్శించే హక్కులేదని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు గబ్బాడి శేఖర్, వంజరి శ్రీనివాస్ తెలిపారు. వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ బోయ వాల్మీకి కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే విషయాలపై అవగాహన లేకుండా ఆరోపణలు చేస్తూ పత్రికల్లో ప్రకటనలు ఇవ్వటం రాజుబాబుకు తగదన్నారు. ఇకపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

పోతురాజుకు అభినందనలు



కొయ్యూరు: పాడేరు నియోజకవర్గ బూత్ కమిటీ ఇన్‌చార్జిగా పొట్టిక పోతురాజును నియమించారు. ఈ నెల 27న విజయవాడలో జరిగిన సమావేశంలో అధిష్టానం అతనికి నియోజకవర్గ బూత్ ఇన్‌చార్జిగా నియమిస్తూ బాధ్యతలు అప్పగించినట్టు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఆయన మండల బూత్ కమిటీ కన్వీనర్‌గా చేస్తున్నారు. దీనిపై పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఎస్.సూరిబాబు తదితరులు అభినందనలు తెలిపారు. పాడేరు నియోజకవర్గ సమన్వయకర్త విశ్వేశ్వరరాజుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి

- ఘనంగా సైన్స్ దినోత్సవం
- ఆకట్టుకున్న ప్రాజెక్టు నమూనాలు


రంపచోడవరంలోని కళాశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ తిలకిస్తున్న విద్యార్థులు


చింతపల్లి పాఠశాలలో సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధికారులు


ప్రాజెక్టుల వివరాలను తెలియజేస్తున్న విద్యార్థినులు


కొయ్యూరులో విద్యార్థికి బహుమతి అందజేస్తున్న దుర్గప్రసాదరావు


రాజవొమ్మంగి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కొయ్యూరు: జిల్లా వ్యాప్తంగా సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో సైన్స్ ఎగ్జిబిషన్‌లు ఏర్పాటుచేశారు. విద్యార్థుల తయారుచేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రిన్సిపాళ్లు, హెచ్ఎంలు, విద్యావేత్తలు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రస్తుతం భారతదేశం ఎంతో పురోగతి సాధించిందన్నారు. సర్ సి.వి.రామన్ (సర్ చంద్రశేఖర వెంకట రామన్) తన పరిశోధనలతో భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారు. ఆయన చేసిన పరిశోధనల్లో ఒకటైన రామన్ ఎఫెక్ట్‌కు నోబుల్ బహుమతి దక్కిందన్నారు. సి.వి.రామన్ నోబుల్ బహుమతి పొందిన ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారని చెప్పారు. సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

మండలంలోని మర్రిపాలెం మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఏయూ న్యూక్లియర్ ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌కె హారూన్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహాలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ రాజుబాబు, కృష్ణ, కుమారి, శ్రీవిద్య పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని ముసురుమిల్లి, చిన బారంగి, బొర్నగూండం పాఠశాలల్లో విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ చిన బాబు, డాక్టర్ జి.భాస్కరరావు, వెంకటలక్ష్మి, సామ్రాజ్యం, బాపిరాజుదొర, సోమశేఖర్, అపర్ణ, సిద్దార్థ, శ్రీనుబాబు, హెచ్ఎం కుమార్ పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన ఉత్తమ సైన్స్ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, అధ్యాపకులు వెంకట్రావు, పద్మ, రమేష్, హారతి, అప్పనమ్మ, శ్రీదేవి, రాజబాబు, సాయికుమార్ పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంతో పాటు టేకులవీధి, వేములోవ తదితర ప్రాంతాల్లోని పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో హెచ్ఎంలు ఝాన్సీహెన్సన్, ఆర్.వి.వి.సత్యనారాయణ, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సైన్స్ చిత్రాలు ఆకట్టుకున్నాయి.

రాజవొమ్మంగి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం గోపాలకృష్ణ, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ వీరబాబు, ఉపాధ్యాయులు మూర్తి, శివకృష్ణ, బొజ్జయ్య, కొండబాబు, ప్రిస్కిల్లా, ఉదయ్‌కుమార్, గంగాభవానీ, ప్రసాద్‌రెడ్డి, అప్పారావు పాల్గొన్నారు.


చింతూరులో సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు


గంగవరంలో సీవి రామన్‌కు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

రక్షణ కవచంలా హ్యాండ్‌బ్యాగ్


హ్యాండ్ బ్యాగ్‌లో అమర్చిన పరికరం

చింతపల్లిరూరల్: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ దినోత్సవంలో పలు సైన్స్ ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో భాగంగా పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థినులు జ్యోత్స్న, ఎస్.భువనశృతి తయారుచేసిన 'ఉమెన్ సేఫ్టీ బ్యాగ్' ఆకట్టుకుంది. మహిళల భద్రత, రక్షణ కోసం విద్యార్థినులు తయారుచేసిన ఈ హ్యాండ్‌బ్యాగ్ రక్షణ కవచంలా ఉపయోపడుతుందని హెచ్ఎం సీహెచ్.గోపీనాథ్ చెప్పారు. ఈ పరికరం హ్యాండ్‌బ్యాగ్‌లో అమర్చి ఉంటుందని, ఇందులో ఒక సిమ్ ఉంటుందని, ఆపద సమయంలో, అత్యవసర సమయాల్లో ఈ బ్యాగ్‌కు ఉన్న బటన్లు నొక్కితే ముందుగా రిజిస్టర్ చేసుకొన్ని మొబైల్ ఫోన్‌లకు అలెర్ట్ మెసేజ్‌తో పాటు, లోకేషన్, ఫోటోలు క్షణాల్లో చేరుతాయన్నారు. ఈ పరికరానికి జీపీఎస్ అనుసంధానం చేసి ఉంటుందని, ఇందులో ఉన్న సిమ్‌కు ముందుగా కోరుకున్న మొబైల్‌ఫోన్‌తో ఎస్ఎంఎస్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ఉమెన్ సేఫ్టీ బ్యాగ్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఈనెల 15న అనకాపల్లిలో జరిగిన ఇన్‌స్పైర్ మనాక్ పోటీల్లో ఉమ్మడి జిల్లాల్లో ప్రథమ బహుమతి లభించినట్టు తెలిపారు. సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో ప్రదర్శించిన ఈ ప్రాజెక్టు ఎంతగానో ఆకట్టుకుంది.

ఘనంగా టైలర్స్ డే


రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న టైలర్లు

రంపచోడవరం: మండల కేంద్రంలో టైలర్ల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. టైలర్లు ర్యాలీ నిర్వహించారు. మహిళా టైలర్లకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్ల సంఘం అధ్యక్షుడు జి.త్రిమూర్తులు మాట్లాడుతూ స్థానికంగా కమ్యూనిటీ హాలు నిర్మించాలని, టైలర్ల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు.

రాజవొమ్మంగి: మండలకేంద్రంలో సీనియర్ టైలర్ పల్లా సత్యం అధ్యక్షతన బుధవారం టైలర్స్ దినోత్సవాన్ని టైలర్స్ యూనియన్ సభ్యులు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ ఆవిష్కర్త విలియం హూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టైలర్ సత్యనారాయణ కుటుంబానికి సంఘం తరపున రూ. 5వేల ఆర్థిక సాయమందించారు. ఈశ్వర్, రవి, గోపీ, సత్యనారాయణ, వీరబాబు, రాంబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులు వలంటీర్లు


రాజుపేటలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు


తోటపల్లిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు


నర్సింగపేటలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు


హుకుంపేట సచివాలయంలో వలంటీర్లను సన్మానిస్తున్న సర్పంచ్ పూర్ణిమ

కూనవరం: వలంటీర్లు నిస్వార్థ సేవకులని, నిరుపేదల గుండెల్లో గూడు కట్టుకున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ అన్నారు. మండలంలోని నర్సింగపేటలో బుధవారం నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 165 మంది వాలంటీరులలో ఐదురికి సేవా రత్న ఆవార్డులు రాగా మిగిన వారికి సేవా మిత్ర ఆవార్డులు, నగదు, ప్రశంసాపత్రాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామ వలంటీర్లు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. వెంకటాయపాలెం సర్పంచ్ సోందె ముత్తమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, మండల పార్టీ కన్వీనర్ ఆలూరి కోటేశ్వరావు, ఎంపీటీసీ కొమ్మాని అనంతలక్ష్మి, మండల పార్టీ కార్యదర్శి భరతమూర్తి, నాయకులు గుజ్జాబాబు, పాపారావు, దివాకర్, సునీత, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని తోటపల్లిలో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పేదల చెంతకే పథకాలను అందిస్తున్న వలంటీర్ల సేవలు అద్భుతమన్నారు. వలంటీర్ల సేవలతో ప్రతి కుటుంబం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సేవా మిత్ర, సేవా వజ్ర అవార్డులను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ పసుపులేటి లక్ష్మణరావు, సర్పంచ్ మోస దుర్గాలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ తానికొండ వాసు, సచివాలయాల మండల కన్వీనర్ గోసు ప్రశాంత్, నాయకులు రేవతి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకట్, అప్పలరెడ్డి, కన్నా, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని రాజుపేటలో జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్‌భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి మూలస్తంభాలాంటి వారన్నారు. గ్రామ వలంటీర్లు ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే అందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో వలంటీర్లు అందించిన సేవలు వెలకట్టలేనివన్నారు. అనంతరం సేవా రత్న అవార్డులకు ఎంపికైన కారం ప్రియాంక(పెదమట్టపల్లి), సోడె లక్ష్మి.(వడ్డిగూడెం),పైదా రుక్మిణి(చినమట్టపల్లి) ,కారం అమ్మోరమ్మ (పెదమట్టపల్లి) ,అందెల వెంకటేశ్వర్లురెడ్డి(రేఖపల్లి)లను శాలువా కప్పి సన్మానించారు. సేవా మిత్ర అవార్డుకు ఎంపికైన 170 మంది వలంటీర్లను సన్మానించారు. ఎంపీడీవో ఆర్.ఫణీంద్రరెడ్డి, వైస్‌ఎంపీపీ ముత్యాల గంగాభవాని, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచులు పిట్టా రామారావు, వడ్డానపు శారద, ముట్ల బాలరాజు, మండల పార్టీ కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాచర్ల గంగులు, జేసీఎస్ ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, నాయకులు నరేష్, కాంతారావు, రాము, రాజారావు, ఉమ, బాలరాజు, రాజేష్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ వలంటీర్లను సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ సన్మానించి అవార్డులను అందజేశారు. వైస్ సర్పంచ్ గోవింద్, వార్డు సభ్యులు వెంకట్, కన్వీనర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ డాక్టర్ వెంకటలక్ష్మి

జి.మాడుగుల: మండలంలోని పలు ప్రాంతాల్లో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను జెడ్పీటీసీ, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి బుధవారం ప్రారంభించారు. జి.మాడుగులలో ఒక్కో డ్రైనేజీకి రూ.6లక్షల చొప్పున రెండు డ్రైనేజీలకు రూ.12లక్షలు, జీఎం కొత్తూరులో డ్రైనేజీకు రూ.3లక్షలు జిల్లా పరిషత్ సాధారణ నిధులను ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు.గిరిజన ప్రాంతంలో ప్రజావసరాలను గుర్తించి అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. డ్రైనేజీ పనులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కుమార్, సర్పంచ్ కిముడు రాంబాబు, ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర, నాయకులు వెంకటగంగరాజు, బాబూరావు, నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు


విద్యుత్ లైన్ పనులను పరిశీలిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

అరకులోయ రూరల్: మండలంలోని మాదల పంచాయతీ నందివలస మోడల్ కాలనీలో వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జన్ని నరసింహమూర్తి, స్థానిక నాయకులతో కలిసి బుధవారం పర్యటించారు. మోడల్‌కాలనీలో ఏర్పాటుచేస్తున్న విద్యుత్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమనివలస, చిట్టంగొంది, మేదర్‌సోల్ తదితర గ్రామాల్లోని మోడల్ కాలనీల్లో టీడీపీ ప్రభుత్వ హయాంలో విద్యుత్ సౌకర్యం కల్పించలేదని స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. జగనన్న పాలనలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. దీంతో ఏళ్ల తరబడి విద్యుత్ సౌకర్యానికి నోచుకోని ఆయా గ్రామాల్లో జగనన్న ప్రభుత్వం నేడు విద్యుత్ వెలుగులు తీసుకొచ్చిందన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తిన కుమార్(శ్రీను), మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, కన్వీనర్లు సోమేష్, రమేష్, గెన్ను పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


కాశీపట్నం వారపు సంతలోని ప్రచారం చేస్తున్న అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం, ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు

అనంతగిరి: మండలంలోని కాశీపట్నంలో అరకు నియోజకవర్గ సమన్వయకర్త రేగం మత్స్యలింగం బుధవారం పర్యటించారు. వారపు సంతలో గిరిజనులతో మాట్లాడారు. రానున్న ఎన్నికలు పెత్తందారులు, నిరుపేదలకు మధ్య యుద్ధం అని అన్నారు. ఈ యుద్ధంలో నిరుపేదల పక్షాన సీఎం జగనన్న నిలబడి పోరాటం చేస్తున్నారని, అందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. గత ప్రభుత్వాలు అవినీతి, అక్రమాలతో నడిస్తే, జగనన్న ప్రభుత్వం పారదర్శకంగా ప్రజా సంక్షేమం అందిస్తూ సుపరిపాలనతో ముందుకు సాగుతోందన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జన్మదినం పురస్కరించుకుని, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎంపీటీసీ మితుల, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సూర్యనారయణ, కన్వీనర్ నవీన్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి గంగరాజు, సర్పంచ్ సన్యాసిరావు, నాయకులు నాగేశ్వరరావు, సుబ్బారావు, సన్యాసిరావు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

పెదబయలు: సీతగుంట, అరడకోట పంచాయతీల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీవో చినఅప్పలనాయుడు బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో సగటును 3500 ఉపాధి కూలీలు పనిచేస్తున్నట్టు చెప్పారు.నీరు వృథాగా పోకుండా నీటి నిల్వ పనులు చేపడుతున్నామన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పిస్తున్నామన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల్లో తనిఖీలు

మారేడుమిల్లి: ఇంటర్ పరీక్ష కేంద్రాలను మారేడుమిల్లి సీఐ రుద్రరాజు భీమరాజు పరిశీలించారు. జిల్లా ఎస్పీ, ఏఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం నుంచి జరగనున్న ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్టు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లును ఛీఫ్ ఎగ్జామినర్, ఎస్సై రాముతో చర్చించారు.

పెదబయలు: పెదబయలు గురుకుల రెసిడెన్సియల్ ఇంటర్మీడియట్ పరిక్ష కేంద్రంలో విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించినట్టు ప్రిన్సిపాల్ కె.ఈశ్వరమ్మ తెలిపారు. ఇక్కడి సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం–196 మంది, ద్వితీయ సంవత్సరం–199 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్టు చెప్పారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

వై.రామవరం: యార్లగడ్డ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు హెచ్ఎం మద్దికొండ ఝాన్సీరాణి చెప్పారు. ఆమె బుధవారం విలేకరులతో మాట్లాడుతూ స్థానిక పరీక్ష కేంద్రంలో వై.రామవరం జెడ్పీహెచ్ఎస్, యార్లగడ్డ, పనసలపాలెం, దాలిపాడు, ఆశ్రమ పాఠశాలలు, చవిటిదిబ్బలు కేజీబీవీ, వెదురునగరం గిరిజన విద్యా వికాస కేంద్రాలకు చెందిన సుమారు 179 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్టు చెప్పారు.

ఘనంగా ఎమ్మెల్యే పాల్గుణ జన్మదిన వేడుకలు


అరకులోయలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

అరకులోయ టౌన్/ హుకుంపేట/డుంబ్రిగుడ(అరకులోయ టౌన్) /ముంచంగిపుట్టు: అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అరకులోయ, హుకుంపేట, డుంబ్రిగుడ, ముంచంగిపుట్టు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో రోగులకు పాలు, రొట్టెలను పంపిణీ చేశారు. ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి నరసింహమూర్తి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహరావు, సోషల్ మీడియ జిల్లా కన్వీనర్ రంజిత్‌కుమార్, మండల మహిళ అధ్యక్షురాలు సుమిత్ర, నాయకులు ఆశలత, గణేష్, కోటిబాబు, వైస్ ఎంపీపీ ఆనంద్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి మొదు, ఎంపీటీసీ సభ్యురాలు విజయ, సర్పంచ్‌లు నాగేశ్వరావు, బాబూరావు, వైస్ సర్పంచ్ జగ్గు, నేతలు పాల్గొన్నారు.

ఎండుతున్న టేకు చెట్లు.. ఆందోళనలో గ్రామస్తులు


ఎండిపోయిన రాముడి చెట్టు(కుడివైపు)

కొయ్యూరు: మర్రిపాకల అటవీ రేంజ్‌లో రామ లక్ష్మణులుగా పూజించే రెండు టేకు చెట్లలో రామునిగా పిలిచే చెట్టు ఎండిపోయింది. ఈ చెట్టుకు సుమారు 150 సంవత్సరాలు వయస్సు ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. పూజించే చెట్టు ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు.